క్లుప్తంగా

268 ధ్రువీకరణ పత్రాల పంపిణీ



లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

దెందులూరు: జగనన్న సురక్ష పథకం కార్యక్రమం ప్రతి ఇంట్లో, ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే బృహత్తర కార్యక్రమాని దెందులూరు ప్రత్యేకాధికారి ఎస్ఎన్ కృపావరం అన్నారు. శుక్రవారం మేధినరావుపాలెంలో సర్పంచ్ ఎం.దుర్గాకుమారి రాజు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. 268 ప్రభుత్వ ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు సర్పంచ్ దుర్గాకుమారి రాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు చల్లా మేరిరాజు, కట్టా ఏసుబాబు, అధికారులు అందజేశారు. అనంతరం మొక్కలు నాటారు.

వ్యాయామ కళాశాలలో హాస్టల్ నిర్మాణం

దెందులూరు: రాష్ట్రంలోని ఏకైక ప్రభుత్వ వ్యాయామ కళాశాలకు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో రూ. కోటితో బాలుర హాస్టల్ భవనం నిర్మిస్తున్నారు. శుక్రవారం ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. నత్తానియేల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపన్నపాలెం కళాశాలలో హాస్టల్ భవనం లేక బీపీఎడీ, డీపీఎడీ విద్యార్థులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారన్నారు. హాస్టల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించారన్నారు. పూర్తి నాణ్యత ప్రమాణాలతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ప్రిన్సిపల్ వివరించారు.

వట్లూరు డ్రెయిన్ పరిశీలన

పెదపాడు: మండలంలోని వట్లూరు ఎస్సీ ఏరియాలోని మురుగు డ్రెయిన్‌ను జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు శుక్రవారం పరిశీలించారు. గతంలో అండర్ గ్రౌండ్ డ్రెయిన్ ఏర్పాటు చేశారని అయితే సక్రమంగా లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారంటూ పలు మార్లు ఫిర్యాదు చేసినట్లు జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆ డ్రెయిన్‌ను స్థానే ఓపెన్ కాంక్రీటు డ్రెయిన్‌ను నిర్మాణం చేయాల్సిన అవసరముందని, ఇందుకు గాను రూ.25లక్షల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. 2 కిలోమీటర్లు మేర నిర్మాణం చేయాల్సి ఉందని డ్రెయిన్ నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు సహకారం అందించాలని సతీష్ చౌదరి కోరారు.

నలుగురు జూదరుల అరెస్ట్

భీమడోలు: భీమడోలు పంచాయతీ శివారు అరుంధతీ కాలనీలో పేకాట స్థావరంపై పోలీసులు శుక్రవారం దాడి చేసారు. ఎస్సై చావా సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది బహిరంగ స్థలంలో పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.3550 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

పెదపాడు: విద్యార్థులకు కెరీర్‌గైడెన్స్‌పై అవగాహన ఉంటేనే జీవితంలో స్థిరపడే అవకాశం ఉంటుందని జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. పెదపాడు మండలంలోని వట్లూరు సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను ఆయన శుక్రవారం రాత్రి ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వార్డెన్ పీపీ సత్యన్నారాయణకు సూచించారు. వట్లూరులోని బీసీ హాస్టల్‌లో శుక్రవారం రాత్రి భోజనాన్ని తహసీల్దార్ విజయకుమార్ రాజు పరిశీలించి వారితోపాటు సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఈఓఆర్డీ సూర్యకుమార్, ఈఓ మేకా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ హాస్టల్ తనిఖీ

దెందులూరు: కొవ్వలిలోని నియోజకవర్గ ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను శుక్రవారం సాయంత్రం దెందులూరు మండలం ప్రత్యేకాధికారి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి ఎస్ఎన్ కృపావరం తనిఖీ చేశారు. తాగునీరు, భోజనం, టాయిలెట్స్, ప్రహరీగోడ, భోజనం, విద్యుత్ పాటు అన్ని అంశాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో పాటు స్పెషల్ ఆఫీసర్ కృపావరం, తహసీల్దార్ నాంచారయ్య, ఎంపీడీఓ లక్ష్మి, వార్డెన్ కరుణుడు సహపంక్తి భోజనం చేశారు.

నేడు ఎమ్మెల్యే వాసుబాబు కార్యక్రమాలు

గణపవరం: ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఈనెల 15వతేదీ శనివారం పలు కార్యక్రమాలలో పాల్గొంటారని క్యాంపు కార్యాలయ ప్రతినిధి అడబాల రవి శుక్రవారం తెలిపారు. ఉదయం 9.30 గంటలకు భీమడోలు సచివాలయం-3 పరిధిలో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 11 గంటలకు గణపవరం మండలం చిలకంపాడులో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12గంటలకు గణపవరం మండలం అర్ధవరంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4.30 గంటలకు నిడమర్రు మండలం పెదనింద్రకొలనులో 182వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారు.

జగనన్న సురక్షతో అర్హులకు న్యాయం



బాపిరాజుగూడెం జగనన్న సురక్ష సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



నారాయణపురంలో ప్రజలకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి వెల్లడి

పెదవేగి : ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలకు న్యాయం చేయడానికే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. పెదవేగి మండలం బాపిరాజు గూడెంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఒక్క పెదవేగి మండలంలోనే 20 వేల ఎకరాల 'డి' పట్టా భూములు ఉన్నాయని, రైతుల కళ్లల్లో ఆనందం చూడడం కోసమే జగనన్న ఈ నిర్ణయం తీసుకున్నారని ఎమ్మెల్యే చెప్పారు. అసైన్డ్ భూముల యజమానులకు సర్వహక్కులు కల్పించడం జరిగిందని, వాటిని అమ్మవచ్చు లేదా బ్యాంకు రుణాలు పొందవచ్చునని ఆయన చెప్పారు. బాపిరాజుగూడెంలో రూ. 32 కోట్ల రూపాయల సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలకు అందాయని, మూడు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని ఆయన వివరించారు. నేడు జగనన్న సురక్ష కార్యక్రమంలో 951 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లు అందజేసినట్లు చెప్పారు. ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో బాపిరాజు గూడెం గ్రామ ప్రజలు వైఎస్సార్ సీపీకి వెన్ను దన్నుగా నిలిచారని అన్నారు.ప్రజలకోసం అహర్నిశలు పాటుపడే ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరిని తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు కొఠారు రామచంద్రరావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పెనుమల విజయబాబు, ఎంపీపీ తాతా రమ్య, విజయరాయి సొసైటీ అధ్యక్షుడు పాలడుగు సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు వీరమాచినేని నాగేశ్వరరావు(నాగబాబు), బొట్ల వెంకటేశ్వరరావు, మన్నే బాబురావు, పులిచర్ల ప్రసన్న, మార్గాని హరికిషోర్, నాగులపల్లి రంగారావు, గాలింకి దానియేలు, పల్లపోతు వెంకట రామయ్య, బొప్పన కృష్ణారావు, బొప్పన రమేష్, కొండపల్లి శ్రీనివాసరావు, బొప్పన ఫణి కుమార్, వెంపాటి రామ్మోహనరావు, బొప్పన శివ కేశవరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెదపాడు: పేద ప్రజలు ప్రభుత్వకార్యాలయాల చుట్టూ తిరగకుండా ఉండేందుకు గాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సురక్ష పథకం ద్వారా అనేక సేవలు అందిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం పెదపాడులో జగనన్న సరక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎలాంటి ఖర్చు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన శ్రమలేకుండా మీ ఇంటివద్దకే వచ్చి సంబంధిత పత్రాలు సేకరించి 11 రకాల ధ్రువపత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీపీ బత్తుల రత్నకుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అన్నారు. నగదు బదిలీ ద్వారా ప్రజల అక్కౌంటులోకి వేలాది రూపాయలు వేస్తున్నారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు ఎవరికైనా ఇంకా రాకుండా ఉన్నట్లైతే ఈ పత్రాలు కారణంగా వారికి కూడా సంక్షేమపథకాలు అందించే అవకాశముందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొత్తూరు జీవనకుమారి, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ అక్కినేని గోపిలు ప్రజల నుద్దేశించి ప్రసంగించారు. అనంతరం డీపీఓ చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందజేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, పెదపాడు తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, ఈఓఆర్డీ సూర్యకుమార్, ఏపీఎం దాసరి సుమలత, ఏఈలు చైతన్య, శ్రీనివాస్ ఏఓ వానపల్లి ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాల అమలు : ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తుదారులకు 11 రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం నారాయణపురం రైతు భవనంలో జగనన్న సురక్ష సభలో వాసుబాబు మాట్లాడుతూ క్యాలెండర్ ప్రకారం జగనన్న ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా కులాలు మతాలకు, వర్గాలకు, పార్టీలకు అతీతంగా పనిచేస్తోందని వాసుబాబు వివరించారు. లంచం, దళారీలు లేకుండా నేరుగా లబ్ధిదారులు ఖాతాల్లో పథకాలకు సంబంధించిన సొమ్ము జమ చేస్తున్నట్లు తెలిపారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి సచివాలయం, వలంటీరు వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ పాలనను చేరువ చేయడంతోపాటు వారికి మెరుగైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. సీఎం జగన్‌కు ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఉప సర్పంచి అడపా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో గడిచిన నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి నిమిత్తం రూ.31.93 కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. 6,181 మంది సంక్షేమ పథకాలు అందుకున్నారన్నారు. జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, వైసీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు, మండల ప్రత్యేక అధికారి గుండవరపు వెంకట రమణ తదితరులు జగనన్న సురక్ష కార్యక్రమం ఆవశ్యకతను వివరించారు. సమావేశంలో ఎంపీడీవో ఆంజనేయులు, తహసీల్దారు వెంకటరమణ, వైసీపీ పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, సచివాలయాల మండల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, ఎంపీటీసీ సభ్యులు బండారు నాగరాజు, అరవెల్లి మహాలక్ష్మి, వైసీపీ నాయకులు బళ్ల త్రిమూర్తులు, పుత్సకాయల విష్ణుమూర్తి, పంచాయతీ సెక్రటరీ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎన్ఆర్ఈజీయస్ ద్వారా గ్రామంలో వంద మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొబ్బరి మొక్క నాటి వాసుబాబు ప్రారంభించారు. దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు.

వలంటీర్ అండగా నిలిచింది

వలంటీర్లకు వందనం



పెదపాడు : నాపేరు సంకాబత్తు సుజాత. నేను పెదపాడు మండలంలో నివసిస్తున్నాను. వలంటీర్ అండగా నిలిచింది. ప్రత్యేకించి కరోనా సమయంలో వలంటీర్ల సేవలను వెలకట్టలేం. అయిన వారు పట్టించుకోని పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి సేవలందించిన వలంటీర్ల సాయాన్ని ఎవ్వరూ మరిచిపోరు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇంటి వద్దకే వచ్చి సేవలు అందిస్తున్నారు. వేకువ జామునే పింఛన్ అందించడం అందించడం చారిత్రత్మకం, గతంలో ఎన్నడూ ఎవరూ అందించలేదు.

– సంకాబత్తుల సుజాత పెదపాడు

వలంటీర్లను కించపరిచిన వారికి అధోగతి తప్పదు



దెందులూరు: లాభాపేక్ష లేకుండా నిస్వార్థమైన సేవలు సకాలంలో అందిస్తూ దేశ వ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్న వలంటీర్లను కించపరిచిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు అధోగతి పాలవ్వడం తథ్యం. పెన్షన్, ఆన్‌లైన్ ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు కరోనా సమయంలో వలంటీర్లు అందించిన సేవలు ఆదర్శనీయం. వలంటీర్ల వ్యవస్థను అన్ని రాష్ట్రాల్లో ఏర్పాటు చేయాలని ఒక వైపు చూస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రతిపక్షాలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి వస్తున్న మంచిపేరును చూసి ఓర్వలేకపోతున్నారు. గతంలో దళితులను విమర్శించిన రాజకీయ నాయకులు ఏమయ్యారో పవన్‌కల్యాణ్ తెలుసుకోవాలి. వలంటీర్లకు కాపు సంఘం పూర్తిగా మద్దతు ప్రకటిస్తోంది.

– పోకల రాంబాబు, దెందులూరు నియోజకవర్గ కాపు సంఘం అధ్యక్షుడు

పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన



పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రుచిచూస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: నారాయణపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులంకు వడ్డించే మధ్యాహ్న భోజనం ఎమ్మెల్యే వాసుబాబు శుక్రవారం పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి మెనూ అమలుపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాల్లోని విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందజేయాలని అన్నారు. పేరెంట్స్ కమిటీ, సచివాలయ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. విద్య,వైద్య రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. భోజనం నాణ్యత లోపిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

కళాశాల ప్రాంగణంలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ

ఉంగుటూరు: నారాయణపురం ఎస్ఎఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎకో క్లబ్, ఎన్ఎస్ ఎస్ విభాగం, కెమిస్ట్రీ విభాగాల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేసే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం దిశగా సీఎం జగన్ కృషి



పెదనింద్రకొలనులో లబ్ధిదారులకు ఇంటి స్థల పట్టాలు అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు: రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి పేదవాడు సొంతింటి కల నెరవేర్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం పెదనింద్రకొలనులో నవరత్నాలు– పేదలందరికీ ఇళ్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 142 ఇంటి స్థల పట్టాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అర్హత ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగనన్న కాలనీల్లో రహదారులు, తాగునీరు. విద్యుత్ సౌకర్యాలు యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇంటి స్థలం పట్టా పొందిన వారు ప్రభుత్వ ప్రోత్సాహంతో తక్షణం ఇంటి నిర్మాణాలు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, జెడ్పీటీసీ కోడే కాశి, వైసీపీ మండల బాధ్యులు పుప్పాల కన్నబాబు, వైసీపీ కన్వీనర్ సంకు సత్యకుమార్, వైఎస్ ఎంపీపీ బండి రమణ, సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, ఎంపీటీసీ చినిమిల్లి నరసింహమూర్తి, తహసీల్దారు బి. సాయిరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోడూరి రాంబాబు, దళిత మహాసభ కార్యదర్శి బాబూరావు తదితరులున్నారు.

దాతల చేయూత అభినందనీయం



పాతూరులో చిన్నారులకు అభ్యసనానికి సామగ్రిని అందిస్తున్న దాత పల్లా త్రినాథరావు, పెద్దలు

భీమడోలు: ప్రభుత్వ సహకారానికి తోడు దాతలు చేయూత నివ్వడం మరవలేనిదని పలువురు వక్తలు అన్నారు. మండలంలోని సూరప్పగూడెం పంచాయతీ శివారు పాతూరులోని ప్రాథమిక పాఠశాలకు శుక్రవారం గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ పల్లా ఆదినారాయణ జ్ఞాపకార్థం ఆయన తనయుడు, ప్రముఖ న్యాయవాది పల్లా త్రినాథరావు రూ.25 వేల విలువ చేసే బీరువాను బహూకరించారు. అదే పాఠశాలలో చదువుకుంటున్న చిన్నారులకు అభ్యసనా సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హెచ్ఎం పి.నిర్మలకుమారి అధ్యక్షత వహించారు. దాత, న్యాయవాది పల్లా త్రినాథరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్కారీ బడుల్లో చదువుకుంటున్న చిన్నారులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. పాఠశాలకు నాడు– నేడు పథకం ద్వారా రూ.లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం చాలా సంతోషమన్నారు. దాతలు మరింత మంది ముందుకు వచ్చి మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. టీచర్ మండే సుధాకర్, నాయకులు వెజ్జు అన్నవరం, పెద్దలు చప్పిడి సత్యనారాయణ, పేరెంట్స్ కమిటీ సభ్యులు షేక్ భాషా, వెసూర్యప్రకాష్, మామిడి బాలాజీ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భీమడోలులో ఆర్‌బీకే-2 ప్రారంభానికి సిద్ధం



భీమడోలులో నిర్మించిన రైతు భరోసా కేంద్రం-2

భీమడోలు: రైతుల చెంతకే సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలను అందించాలన్న సంకల్పంతో జగనన్న ప్రభుత్వం గ్రామస్థాయిలో రైతు భరోసా కేంద్రాలను నిర్మిస్తోంది. ఈ నేపథ్యంలో భీమడోలులో జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం మూడు ఆర్‌బీకేలను మంజూరు చేసింది. ఒక్కొక్క రైతు భరోసా కేంద్రానికి ప్రభుత్వం రూ.21.80లక్షల చొప్పున మంజూరు చేసింది. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆర్‌బీకేలను సకాలంలో పూర్తయ్యేలా కృషి చేసారు. దీనితో ఇప్పటికే ఏర్పాటు చేసిన రెండు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఉద్యోగులు అన్నదాతలకు సేవలందిస్తున్నారు. భీమడోలు తహసీల్దార్ రోడ్డులో రైతు భరోసా కేంద్రం-2ను సుందరంగా నిర్మించారు. ప్రభుత్వం రూ.21.80 లక్షలతో ఈ భవనానికి నిధులు మంజూరు చేశారు. దీనితో కాంట్రాక్టర్ వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ భవనం (రైతు భరోసా కేంద్రం)ను సుందరంగా తీర్చిదిద్దారు. భవనంలోని పలు విభాగాలను నిర్మించి వ్యవసాయ సిబ్బందికి కేటాయించారు. ఈ భవనానికి ఈనెల 15వ తేదీ శనివారం ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు చేతుల మీదుగా ప్రారంభించేందుకు సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేసారు. నూతనంగా నిర్మించిన ఈ భవనాన్ని భీమడోలు ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, పీఆర్ ఏఈ డి.సత్యనారాయణ, ఏవో ఎస్‌పీవీ ఉషారాణి శనివారం పరిశీలించారు.

శాకంబరి మాత అలంకరణలో 'వడలమ్మ'

నిడమర్రు: బువ్వనపల్లి గ్రామ దేవత వడలమ్మవారిని ఆషాఢ మాసం సందర్భంగా శుక్రవారం శాకంబరీ మాతగా అలంకరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన ఆలయం నుంచి అమ్మవారికి మహిళా భక్తులు సారె సమర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి అలంకరణను దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంకు సత్యకుమార్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సంకు పుల్లయ్య, ఎమ్మెల్యే సోదరులు పుప్పాల చినబాబు, కన్నబాబు, కార్తీక్‌తోపాటు, కమిటీ సభ్యులు అల్లు మోలు ప్రసాద్, పంజా రాంబాబు, సంకు పండు, వంకాయల సుధాకర్, తోపు సూర్యచంద్రరావు, సమయం సత్యనారాయణ, సర్పంచ్ కిలారి సత్యవతి రవిబాబు, వైస్ సర్పంచ్ వెల్లంకి నరేష్ వైస్ ఎంపీపీ సమయం వీరరాఘవులు, సంకు శ్రీను ఉన్నారు. ఆలయ అర్చకులు వేదాంతం వెంకటాచార్యులు, శ్రీనివాసుల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కైకరం వసతిగృహంలో అధికారుల బస



భీమడోలు హాస్టల్లో చిన్నారులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న మండల ప్రత్యేకాధికారి, డీఆర్‌డీఏ పీడీ పి.విజయరాజు, మార్కెటింగ్ ఏడీ మహేంద్ర

ఉంగుటూరు: కైకరం వసతి గృహంలో మండలస్థాయి అధికార్లు శుక్రవారం రాత్రి బస్ చేశారు. కలెక్టరు ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు డీఎల్‌డీవో వెంకటరమణ, ఎంపీడీవో ఆంజనేయులు, ఈవో పీఆర్డీ షుషుద్దీన్, కార్యదర్శి నాగేంద్రకుమార్ వసతి గృహంలో శుక్రవారం బస చేశారు. ఈసందర్భంగా డీఎల్‌డీవో వెంకటరమణ విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఈ వసతి గృహంలో 45మంది విద్యార్థులున్నారని గుర్తించారు. మరుగుదొడ్లు, శానిటేషన్ పనులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి అధికారులు సహపంక్తి భోజనాలు చేశారు. మెను సక్రమంగా అమలవుతోందని మండల ప్రత్యేక అధికారి జి. వెంకటరమణ వివరించారు. సాధారణ రోజుల్లో భోజనాలు ఎలా ఉంటాయని విద్యార్థులను ఆరాతీసారు. వార్డెన్ గణపతి సహకరించారు.

క్రమశిక్షణతో కూడిన చదువుతో ఉన్నతస్థానం

భీమడోలు: క్రమశిక్షణతో చక్కగా చదువుకుని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, డీఆర్‌డీఏ పీడీ పి.విజయరాజు అన్నారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు భీమడోలులోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో మార్కెటింగ్ శాఖ ఏడీ మహేంద్రతో కలిసి ఆయన శుక్రవారం రాత్రి బస చేసారు. భీమడోలు బాలికల వసతి గృహాన్ని ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, గుండుగొలను బాలికల వసతి గృహాన్ని తహసీల్దార్ ఎం.ఇందిరా గాంధీ రాత్రి బస చేసారు. భీమడోలులోని బాలుర వసతి గృహంలో రికార్డులను పరిశీలించి వార్డెన్ ఎల్.గురుబాబు నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో 110 మంది విద్యార్థులకు 94 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాలతో పాటు పరిసరాలను పరిశీలించి వార్డెన్‌కు తగు సూచనలందించారు. చిన్నారులతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేసారు. మరింత రుచిగా వండాలని సిబ్బందికి సూచించారు. స్టడీ అవర్‌లో విద్యార్థులతో వారు మాట్లాడారు. జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీపై ఆరా తీశారు. హాస్టల్‌లోని సమస్యలను అడిగి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదగాలని, చదువే సమాజంలో గుర్తింపు నిస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఏపీఎం సీహెచ్ సురేష్‌కుమార్, వార్డెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో విస్తృత ప్రయోజనాలు

నిడమర్రు: జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు విస్తృత ప్రయోజనాలు అందుతున్నాయని అధికారులు అన్నారు. అడవికొలనులో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న 55 మందికి ధ్రువీకరణ పత్రాలు అధికారులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. విజయకుమారి, ఎంఈవో కె. రాంబాబు, డీటీ కృష్ణ స్వామి, మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు పుప్పాల మెహర్‌కుమార్, మండల సచివాలయ కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు తదితరులున్నారు.

జగనన్న సురక్ష ప్రారంభం

ఉంగుటూరు: జగనన్న సురక్షలో ఇంటింటా తిరిగి సర్వే చేసే కార్యక్రమాన్ని సర్పంచి మిద్దే సత్యవతి, ఎంపీటీసీ దేవదాసు విజయనిర్మల ప్రారంభించారు. శుక్రవారం సచివాలయ ఉద్యోగులతో కలిసి సర్పంచి ప్రతి ఇంటికీ వెళ్లారు. లబ్ధిదారులు, ప్రజలకు పథకాలు వివరించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు



పెదనింద్రకొలనులో సంక్షేమ పథకాల లబ్ధి పత్రాన్ని లబ్ధిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు: గ్రామ సచివాలయం సిబ్బందికి అందుతున్న ఫిర్యాదులు, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం పెదనింద్రకొలను గ్రామ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం (181వ రోజు) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు లక్ష్యంతో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను అందుబాటులో ఉంచేందుకే గ్రామ సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసారన్నారు. నేడు ఈ వ్యవస్థ ప్రజలకు అందుబాటులో ఉండి సత్ఫలితాలు ఇస్తోందన్నారు. నవరత్నాలతో ప్రతి కుటుంబం ప్రభుత్వ పరంగా ఏదో ఒక ఆర్థిక భరోసా పొందిందన్నారు. ఆ వివరాలు ప్రజలకు, లబ్ధిదారులకు తెలియజేసేందుకు, సమస్యలు తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను, ప్రజాప్రతినిధులను ఇంటింటికీ పంపిస్తున్నారని వాసుబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, జెడ్పీటీసీ కోడే కాశి, పార్టీ బాధ్యులు పుప్పాల కన్నబాబు, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, సర్పంచ్ సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, ఎంపీటీసీ చినిమిల్లి నరసింహమూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షులు కోడూరి రాంబాబు, పార్టీ నేతలు వేగేశ్న సుబ్బరాజు, అల్లాడి అబ్బులు, పుప్పాల సుబ్బారావు, చినిమిల్లి శ్రీను, విప్పర్తి మధు, నక్కా రామకృష్ణ, దాసరి సురేష్ తదితరులున్నారు.

గంగానమ్మకు విశేష పూజలు

పెదవేగి : కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా గంగానమ్మ తల్లి విరాజిల్లుతుందని పెదవేగి గంగానమ్మ తల్లి ఆలయ సభ్యులు కంచన మోహన్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన పెదవేగిలో 13వ శతాబ్దంలో వెలసిన గంగానమ్మ భక్తుల కోరిన కోర్కెలను తీర్చే అమ్మగా ప్రసిద్ధి చెందడం జరిగిందని అన్నారు. ఆషాఢ మాసంలో ఏటా అమ్మవారికి సంబరాలు నిర్వహిస్తామని అన్నారు. ముందుగా గ్రామంలో మేళ తాళాలు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించిన అనంతరం అమ్మవారికి 101 బిందెలతో స్నానం చేయించి అమ్మవారిని అలంకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

పెదవేగి : పేద విద్యార్థులకు హాస్టల్లో చక్కటి వసతులు కల్పించాలని పెదవేగి ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్ తెలిపారు. శుక్రవారం రాత్రి కలెక్టర్ వై ప్రసన్నవెంకటేష్ ఆదేశాల మేరకు పెదవేగి మండలం కూచింపూడి ఎస్సీ సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌ను ఎంపీడీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న వసతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు.

నేడు పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ

దెందులూరు: దెందులూరు గ్రామ పంచాయతీలో శనివారం ఉదయం 11 గంటలకు ఎస్ఎంఆర్ నగర్ వద్ద ఉన్న సచివాలయంలో పంచాయతీ నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణపై డీపీవో విచారణ నిర్వహిస్తారని అధికారులు తెలిపారు.